



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్

ఆదివారం 22 జూన్ 2025 పేజీలు 08


మానవ ఆనందకర జీవితానికి

## యోగా ముఖ్యమైనది

**- డి.సి.పి. ఎ.భాస్కర్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :** మానవ ఆనందకర జీవితంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తుందని డి.సి.పి. ఎ.భాస్కర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి హాజరై వ్యాయామం, యోగా చేశారు. ఈ సందర్భంగా డి.సి.పి.మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక పరిపూర్ణత, శారీరక ఆరోగ్యం కలుగుతుందని, మానవ జీవితంలో ప్రతిరోజు యోగా, వ్యాయామానికి కొంత సమయం కేటాయించుకోవాలని తెలిపారు. యోగా ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరమని,ఒత్తిడి, ఆందోళనలతో సతమతమవుతున్న ప్రస్తుత యువత వారి దినచర్యలలో



యోగా ను భాగం చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసికంగా, శారీరకంగా సమతుల్యం సాధిస్తారని, ఎన్నో సమస్యలకు యోగ పరిష్కారం చూపుతోందని తెలిపారు. యోగాకు ఎలాంటి వివక్షత ఉండదని, ప్రతి ఒక్కరు యోగా చేయాలని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంలో మనిషి మానసిక స్థితిని మెరుగుపరుచుకుని దృఢంగా ఉండేందుకు యోగా దోహదపడుతుందని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శరీరంలో, జీవనశైలిలో మార్పులు సంభవిస్తాయని, అసంక్రమణ వ్యాధుల నుండి కాపాడుకోవడంలో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారు. ప్రతి దినం యోగా చేయడం పిల్లలకు అలవాటు



చేయాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారులు, వైద్యాధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, పిల్లలు, ఆయుష్ కార్యక్రమం ఇన్చార్జులు యోగాసనాలు సాధన చేశారు. అనంతరం యోగాలో శిక్షణ పొందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, వైద్యాధికారులు డా. పద్మజ,డా. నీరజ,ఆయుష్ వైద్యులు రవికుమార్, డా. ప్రసాద్, డా.అనిత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యోగా ద్వారా

### శారీరక, మానసిక ప్రశాంతత

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,జూన్ 21, సూర్య మేజర్ న్యూస్ :** ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ప్రశాంతత పొందవచ్చని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. అంతర్జాతీయ




యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా అధికారులు, ఉద్యోగులతో కలిసి హాజరై యోగాసనాలు సాధన చేశారు. ( మిగితా...2లో )

## భారీగా

### క్లోరోహైడ్రేడ్ పట్టివేత

**- 425 కేజీలకు క్లోరోహైడ్రేడ్ స్వాధీనం - కేజీ ఆల్ఫా జోలం సీజ్**

**- రెండు కార్లను ఐదుగురు వ్యక్తులను అరెస్ట్**



**నిర్మల్ ప్రతనిధి,సూర్య మేజర్ న్యూస్ :** ఈత చెట్లు ఒట్టి మొద్దులయ్యాయి.. ఈత కల్లు బంగారం అయ్యింది.మందు కలిపిన కల్లు తాగిన కళ్ళకు నిండుశులయ్యాయి అన్నట్లుగా నేడు కల్లు మండువాల్లోనూ కళ్ళు దుకాణాల్లో కల్తీకల్లు రాజ్యమేలుతుంది.తాడి ఈత చెట్లు ఎక్కడం గీయడం మరిచిన గౌడ్ అన్నలు అల్ఫా జోలం, క్లోరోహైడ్రేడ్ లాంటి విష పదార్థాలతో కల్తీకల్లును తయారుచేసి అమ్మకాలు జరుపుతూ ప్రజల ప్రాణాలతో జలగాటమాడుతున్నారు.

యోగాను నిత్యజీవితంలో

## భాగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ప్రజలందరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని దివ్య గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ జూమ్ ద్వారా పాల్గొని మాట్లాడారు. ప్రతి రోజు కనీసం 45 నిమిషాలు



యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందన్నారు. యోగ సాధన ద్వారా అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. ( మిగితా..2లో )

## ప్రభుత్వ పథకాలు

### లబ్దిదారులకే అందాలి

**- ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**మావల జూన్ 21,సూర్య మేజర్ న్యూస్**

మావల రైతు వేదికలో 37 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పాయల్ శంకర్ పంపిణీ చేశారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్య అథితిగా హాజరై లబ్దిదారులకు చెక్కులను అందిస్తు వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వాలు ఎవైన పేదల సంక్షేమమం కోసమే పని చేస్తాయన్నారు. ప్రభుత్వ పథకాలను పొందడానికి దళారులను నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో మావల మండల అధికారులు బిజెపి నాయకులు రఘుపతి. రవి రెడ్డి సతీష్ దశరథ్ సూర్య నాందేవ్ తదితరులు ఉన్నారు.



## అక్రమ దేశదారు విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

**- వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సిఐ విజేందర్**

**ఆదిలాబాద్ ప్రతినిధి జూన్ 21,సూర్య మేజర్ న్యూస్ :** గడిచిన వారం రోజుల్లో ఆదిలాబాద్ ఎక్సైజ్ ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలో ముగ్గురు దేశదారు విక్రేతలను అరెస్టు చేయడం జరిగిందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రేండ్ల విజేందర్ తెలిపారు. ఈ మేరకు పట్టుకున్న వారిని శనివారం స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఆదిలాబాద్ వారు నిర్వహించిన దాడులలో మండలంలోని పెండల్వాడ గ్రామానికి చెందిన కాడే అశోక్, బీంపూర్ మండలం లోని లింగుడ గ్రామానికి చెందిన టేకం రజిత, ఆదిలాబాద్ రూరల్ మండలంలోని భీమ్ సరి గ్రామానికి చెందిన





కాకెర్ల అరుణ్ వద్ద సుమారు 5000 రూపాయల విలువ గలిగిన 90 ఎం.ఎల్ పరిమాణం గల ఒక్క 140 అనుమతి లేని దేశదారు మద్యం సీసాలను గుర్తించామన్నారు. వీరు మహారాష్ట్ర నుంచి తీసుకువచ్చి తమ తమ గ్రామాలలో విక్రయిస్తుండగా పట్టుబడ్డారని తెలిపారు. వ్యక్తులను అరెస్ట్ చేసి, కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ దాడులలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ సిబ్బంది స్నానం సింగ్, హనుమంతు, వెంకటగిరి, తానాజీ ధనరాజ్ తదితరులు ఉన్నారు.

## భారీగా క్లోరోహైడ్రేడ్ పట్టివేత

### - 425 కేజీలకు క్లోరోహైడ్రేడ్ స్వాధీనం - కేజీ ఆల్ఫా జోలం సీజ్ - రెండు కార్లను ఐదుగురు వ్యక్తులను అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...

కల్తీ కల్లు తయారుకు వినియోగించే క్లోరోహైడ్రేడ్ తయారీ యూనిట్‌ను శనివారం ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ సిబ్బంది కలిసి తయారీ యూనిట్‌ని పట్టుకున్నారు. ఈ యూనిట్లో తయారైన 425 కేజీల క్లోరోహైడ్రేడ్ ను స్వాధీనం చేసుకున్నారు. మరో అడుగు ముందుకు వేసినఈ ప్రత్యేక టీములు వారి వద్ద గుప్తంగా దాచిపెట్టిన రూ. 10 లక్షల విలువ చేసే ఒక కేజీ ఆల్ఫా జోలమును రెండు కార్లను నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి తమ సత్తా చాటుకున్నారు.

వివరాలిలా ఉన్నాయి నిర్మల్ టు బైంసా రహదారిలో చిట్యాల ప్రాంతంలో ఒక మారుమూల ప్రాంతంగా ఉన్నటువంటి వ్యవసాయ క్షేత్రంలో నిర్మాణం చేపట్టిన గృహంలో క్లోరోహైడ్రేడ్ తయారి యూనిట్‌ను ఏర్పాటు చేశారు. బుర్ర రమేష్ గౌడ్, రామా గౌడ్ లనే ఇద్దరు వ్యక్తులు కలిసి ఈ యూనిట్ ని ఏర్పాటు చేశారు. ఈ యూనిట్ తయారీ వద్ద శ్రీనివాస్ గౌడ్,రాజశేఖర్ గౌడ్, రాజు గౌడ్ అనే ముగ్గురిని వ్యక్తులు కూడా అక్కడే ఉండి తయారీని పర్యవేక్షిస్తున్నారు. ముంబైలోని భీమండి ప్రాంతంలో క్లోరో అనే ద్రవపదార్థాన్ని తీసుకువచ్చి 50 లీటర్లకు తొమ్మిది లీటర్ల నీరును కలిపి డ్రంబుల్లో పోసి గుంతలు తవ్వి చుట్టూ ఐస్ గడ్డలను ఏర్పాటు చేసి సుమారు



పది రోజులపాటు అనంతరం గడ్డ కట్టిన తర్వాత దాన్ని క్లోరోహైడ్రేడ్‌గా తయారుచేసి కల్తీ కళ్ళు విక్రయానికి వినియోగిస్తున్నట్లు నిందితులు విచారణలో అంగీకరించారు. నలుగురు వ్యక్తులతో పాటు ఐదు సెల్ ఫోన్ లను 17 క్లోరోహైడ్రేడ్ బ్యాగులను కేజీ ఆల్ఫాజోలంను, రెండు కార్లను స్వాధీనం చేసుకొని నలుగురుని అరెస్ట్ చేసినట్లు ఎస్ టి ఎఫ్ బి టీం లీడర్ ప్రదీప్ రావు తెలిపారు. ఈ దాడిలో టీజీ న్యాబ్ నుంచి రూపేష్,సిఐ రమేష్, పూర్ణేశ్వర్ ,నిర్మల్ సిఐ రంగస్వామి ఎస్ టి ఎఫ్ బి టీం ఎస్సై బాలరాజు, నితిన్ కౌశిక్ లతో పాటు పాలూరు సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు. పట్టుకున్న 425 కేజీల క్లోరోహైడ్రేడ్ విలువ రూ. 10 లక్షలు, రూ. 10 లక్షల విలువ చేసే ఆల్ఫా జోలం 15 లక్షల విలువ చేసే రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్టిఎఫ్ పోలీసులు పేర్కొన్నారు. కల్తీ కళ్ళు తయారీలో వినియోగించే క్లోరోహైడ్రేడ్ యూనిట్ ని పట్టుకున్నందుకు అండ్ ఫోర్స్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అభినందించారు.

## యోగా ద్వారా శారీరక, మానసిక ప్రశాంతత

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా, ధ్యానం ద్వారా




మానసిక, శారీరక ప్రశాంతత లభిస్తుందని, శరీరాన్ని, మనసును ఏకం చేసి ఒత్తిడి, ఆందోళనలను తొలగిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు యోగాను తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలని, ఆరోగ్య సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు. యోగా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా నిత్యం ఆచరించాలని, కుటుంబ సభ్యులను భాగస్వాములు అయ్యేవిధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. విధి నిర్వహణలో ఉండే అధికారులు, ఉద్యోగులు పని ఒత్తిడి నుండి బయటపడి ప్రశాంతంగా ఉండేందుకు ప్రతి రోజు యోగాసనాలు ఆచరించాలని, ప్రజలకు యోగా వల్ల కలిగే లాభాలను, ఆరోగ్యాన్ని వివరించాలని తెలిపారు. యోగాసనాలు సాధన చేయడం ద్వారా ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు అని, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. అనంతరం అందరిచే యోగా పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం చేశారు. అనంతరం యోగా ప్రదర్శనలతోపాటు విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శిశుమందిర్ విద్యార్థి రామ్ కుమార్ మ్యాన్ కోడ్ ప్రక్రియ ద్వారా కళ్లకు గంతలు కట్టుకొని వస్తువులను గుర్తించిన విధానం విశేషంగా ప్రశంసలు అందుకుంది. కఠోర సాధనతో ఇలా సాధ్యమవుతుందని యోగా శిక్షకులు తెలిపారు. రామ్ కుమార్‌ను అదనపు కలెక్టర్ శాలువాతో సన్మానించి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశం ద్వారా యోగా విశ్వవ్యాప్తమైందని, అంతర్జాతీయ స్థాయిలో యోగా దినోత్సవాన్ని నిర్వహించడం దేశానికి గర్వకారణమన్నారు. యోగ సాధన శాంతిని, స్థిరతను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, డిఈఓ పి. రామారావు, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎంహెచ్వో రాజేందర్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఆయుష్ అధికారులు నారాయణ రావు, సంధ్యారాణి, వెంకటేశ్వరులు, శ్రవణ్ కుమార్, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యోగా శిక్షకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని కాలినడక బయలుదేరి

# కోసు పటేల్ గూడ మహిళలు

### - సుంకిడి శ్రీ రాజరాజేశ్వరి దేవతకు గంగ నీళ్లుతో ప్రత్యేక అభిషేకం చేసి పూజలు నిర్వహించిన మహిళలు



**సిరికొండ జూన్ 21 సూర్య మేజర్ న్యూస్**

సుంకిడి శ్రీ రాజరాజేశ్వరి దేవతకు ప్రత్యేక అభిషేకం మండల లోని కోసు పటేల్ గూడ మహిళలు శనివారం కాలినడక బయలుదేరి గంగ నీళ్ల జలబిందలతొ కాలినడక బయలుదేరి సుంకిడి శ్రీ రాజరాజేశ్వరి దేవతకు అభిషేకం చేసి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని దేవతకు మొక్కులు తీర్చుకున్నారు సందర్భంగా మహిళలు మాట్లాడుతూ పంట చేలో పత్తి విత్తనాలు పెట్టుకున్నాము వర్షాలు రావాలని దేవతకు అభిషేకం చేసి సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అందరూ సుఖంగా ఉండాలని ఆరోగ్యానికి చలగ ఉండాలని దేవతకు మొక్కులు తీర్చుకున్నారు ప్రతి ఒక్క ఇంటి నుంచి మహిళలు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు కుమరం జారుబాయి, కుమరం భీంబాయి,కుమరం జారుబాయి, పెందుర్ భూబాయి, కొరెంగ సితాబాయి, కుమరం హిరాదేవి, కుమరం గోదావరి, తోడసం కౌసల్య, బాయి, కుమరం సునంద, పెందుర్ పుష్పలత, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పత్రాలు అందజేత

**కెరమెరి, సూర్య మేజర్ న్యూస్**

కెరమెరి మండల పరిధిలోని కెరమెరి గ్రామపంచాయితీ కార్యాలయంలో లో శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇందిరమ్మ కమిటీ పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు అందజేశారు. కెరమెరి గ్రామపంచాయితీ పరిధిలో మొత్తం 49 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 40 మందికి పత్రాలు అందజేశారు కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గిరిజనుల సమగ్ర అభివృద్ధికి

### పీఎం జుగా పథకం ఎంపీడీవో మల్లేష్

**తిర్యాణి,జూన్ 21,సూర్య మేజర్ న్యూస్ :**

గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసమే కేంద్ర ప్రభుత్వం పీఎం జుగా పథకాన్ని తీసుకువచ్చిందని తిర్యాణి ఎంపీడీవో వేముల మల్లేష్ అన్నారు. ఈ పథకానికి సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని గడలపల్లి గ్రామపంచాయతీలలో నిర్వహించారు. ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్తులతో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారతదేశంలో గిరిజనుల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి జన జాతీయ గ్రామీణ ఉత్కర్ష అభియాన్ అనే పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కొమురం భీం




ఆసిఫాబాద్ జిల్లాలో 102 గిరిజన గ్రామాలలో ఈ పథకాన్ని అమలుపరుస్తున్నట్లు తెలియజేశారు. ఇందులో గిరిజనులకు సంబంధించిన ఆధార్ కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డులు లేనివారిని గుర్తించి వాళ్ళకి నూతనంగా ఈ కార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సదస్సులు నిర్వహించి గిరిజనుల అభివృద్ధి కోసం అనేక కార్యకలాపాలు కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. పీఎం జుగా పథకం ద్వారా గిరిజనులకు 90 శాతం సబ్సిడీతో మేకలు, గొర్రెలు, పందుల పెంపకం, కోళ్ల పెంపకం, వంటి ఆర్థిక ప్రోత్సాహ స్కీంలను అందించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుణవంత్ రావు ఐ టి డి ఏ తరఫున పీఎం జుగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్ఆర్ పి వెడ్మ యశ్వంత్ రావ్, వెటర్నరీ డాక్టర్ సాగర్, మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ రెడ్డి, ఆగాఖన్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కిరణ్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## బాలికల వసతి గృహ నిర్మాణానికి భూమి పూజ.

**గుడిహత్నూర్, జూన్ 22,మేజర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రెండు కోట్ల 30 లక్షల ప్రధానమంత్రి జన్ మన్ నిధులతో బాలికల కొరకు నూతన వసతి గృహ నిర్మాణానికి ఎంపీ నగేష్ మరియు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టరు వసతి గృహాన్ని నాణ్యతతో నిర్మించాలన్నారు. పనులను వేగవంతం చేసి మండలంలోని పేద ప్రజల పిల్లలకు వసతి గృహాన్ని త్వరగా అందుబాటులోకి తేవాలన్నారు. అనంతరం పాఠశాలను సందర్శించి కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ. ఉదయ్ రావు రాథోడ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాచకొండ దేవి దాస్ ,బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజా రెడ్డి, నాయకులు తిరుమల గౌడ్, కేంద్రే శివాజీ, ఆడే శీలా, సంజు ముండే, కేంద్రే జ్ఞాను,వామన్ పటేల్, షేక్ జమిర్, శైలేందర్, భీం రావ్ జాదవ్, రమేష్ జాదవ్, గణేష్ పటేల్ సుసానే సిద్ధార్థ్ ,గఫార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలు

## భవిష్యత్ కాలంలో జయశంకర్ ఆశయాలను, ప్రతిష్టను, భావితరాలకు అందించాలి



**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్:** ఆసిఫాబాద్ పట్టణంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఆవరణలో శనివారం ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ 15వ వర్ధంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ జయశంకర్ ఆశయాలను పూర్తిగా సాధించినప్పుడే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కల సాధ్యమవుతుందని అన్నారు. సార్ ఆశయాలను ముందుండి సాధించుకుందామనే కృత నిశ్చయంతో సంఘం కృషి చేస్తుందని, భవిష్యత్ కాలంలో జయశంకర్ ఆశయాలను, వారి ప్రతిష్టను, భావితరాలకు అందించాలని కోరారు. తెలంగాణ సహకారమైన నుండి ఇప్పటి వరకు విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మల) జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల జాతిని గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) ఐక్య సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి భాస్కరాచారి, బట్టుపల్లి అశోక్ చారి, గౌరవ అధ్యక్షులు తుమోజు సురేష్ చారి, జిల్లా నాయకులు శ్రీమంతుల వేణుగోపాల్ చారి, శ్రీరామోజు వెంకటయ్య చారి, రాధాకృష్ణ చారి, కస్తూరి రమేష్, గద్దెల పెల్లి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోండి - అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్, జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అంగన్వాడీలలో వసతుల కల్పనకు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీలు చిన్నారుల కోసం ప్రాథమిక విద్య కేంద్రాలుగా పనిచేస్తున్నందున, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి చెందేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి అంగన్వాడీలో ఆకర్షణీయమైన పెయింటింగ్స్, ఆటబొమ్మలు ఏర్పాటు చేసి పిల్లలకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని చెప్పారు. నాణ్యమైన, రుచికరమైన ఆహారం క్రమం



తప్పకుండా అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. వర్షాకాలంలో చిన్నారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిడిపిఓలు నాగమణి, నాగలక్ష్మి, సరిత, సమన్వయకర్త నిరంజన్ రెడ్డి, మండలాల పర్యవేక్షకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# శారీరక మానసిక సమతుల్యానికి యోగ ఒక సాధనం



**శ్రీరాంపూర్, జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు శనివారం ముఖ్యఅతిథిగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ శారీరక మానసికసమతుల్యానికి యోగా ఒక సాధనం లాగా పనిచేస్తుందని, భారతదేశం యోగాకు పుట్టినిల్లు అని, ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసింది భారతదేశమని, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సూచనల మేరకు ప్రపంచ దేశాలు యోగాను గత 11సంవత్సరాలుగా నిరంతరాయంగా నిర్వహిస్తున్నాయని, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యాజమాన్యము యోగాను తమ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా నేర్పించడం జరుగుతుందని, యోగ వలన మానసిక శారీరక ఆరోగ్యంపెరుగుతుందని, యోగా అనేది తమ



దైనందిన జీవితంలో ఒక భాగంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా జనరల్ మేనేజర్ కార్యాలయంలో యోగా శిక్షణ ఇస్తున్న యోగాచార్యులు సాంబయ్యని జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ శాలువా, బహుమతితో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, డి వై పి ఎం రాజేష్, సీనియర్ పిఓ లు పి. కాంతారావు, బి. మురళి, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో 11వ యోగ అంతర్జాతీయ దినోత్సవం వేడుకలు

**రామకృష్ణాపూర్, జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా రామకృష్ణాపూర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు ఠాకూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఠాగూర్ స్టేడియంలో అంతర్జాతీయ 11 వ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మోడీకి ధన్యవాదాలు తెలిపారు. యోగ అనేది ఒక ప్రాచీన భారతీయ సంప్రదాయం ఇది శారీరక మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది యోగా సాధన ద్వారా ఒత్తిడిని తగ్గించు కోవచ్చు ఏకాగ్రత పెంచవచ్చు, మనసును ప్రశాంతంగా ఉంచుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య





అతిథులుగా బిజెపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, పట్టణ ఎస్ఐ రాజశేఖర్, బంగారి వేణుగోపాల్, కలదర్ రెడ్డి, తోట పద్మ, కట్ట ఈశ్వర చారి, కళ్యాణపు రమేష్, పోషం, చంద్రమౌళి, బద్రి సతీష్, లక్ష్మన్ వేముల ప్రసాద్, సీనియర్ యోగ అధ్యాపకుడు నేదూరి ఐలయ్య, తిరుపతిరెడ్డి, నూనె శ్రీనివాస్, రాజేశం తదితరులు పొల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**నస్పూర్, జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:** ప్రతిరోజు యోగా సాధన చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని, నస్పూర్ మండలం కేజీబీవీ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ మౌనిక అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, నస్పూర్ కేజీబీవీ స్కూల్లో పిల్లలతో కలిసి యోగా దినోత్సవం ని జరుపుకున్నారు. పిల్లలకు యోగ యొక్క ప్రాముఖ్యత తెలియజేశారు. వాళ్లతో కలిసి యోగాసనాలు వేసినారు. ఈ కార్యక్రమంలో, పి ఈటి తిరుమల, సిఆర్టి, పిజిసి ఆర్టిఎస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో శారీరక మానసిక దృఢత్వానికి మేలు

**సారంగాపూర్,జూన్ 22,సూర్య మేజర్ న్యూస్** యోగాతో శారీరక మానసిక దృఢత్వనికి మేలు చేకూరుతుందని వివేకానంద ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ కే.విమల అన్నారు.అంతర్జాతీయ



యోగా డే ను ఘనంగా నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన ఆసనాలు చూపారులను లను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలోనే యోగాను అలవర్చుకుంటే ఒత్తిడి దూరమవుతుందని,విద్యార్థులకు మానసిక ఉల్లాసము ఏర్పడి చదువులలో రాణిస్తారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే.విమల.కరస్పాండెంట్ సముద్రాల గీత,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలతో కలిసి యోగా చేసిన ఎంపీడీవో

**కాగజ్ నగర్ ,జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:** కాగజ్ నగర్ మండలంలోని వల్లకొండ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న కెనాల్ నుండి పంట చేనులకు వెల్లే మట్టి రోడ్డు పనిని కాగజ్నగర్ ఎంపిడిఓ కోట ప్రసాద్ పరిశీలించి, కూలీలు రోజు వేతనం 307/- రూపాయలు పొందే విధంగా పని




చేయవలెనని సూచించడం జరిగింది. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కూలీలతో పాటు యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ ఏపిఓ, టెక్నికల్ అసిస్టెంట్ దేవేంద్ర, పంచాయతీ కార్యదర్శి రజిత, మరియు ఫీల్డ్ అసిస్టెంట్ గురువయ్య పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
## - కార్యదర్శి మహేందర్

**మామడ జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:** మామడలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో మామడలో పారిశుద్ధ్య పనులు మొదలయ్యాయి. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా



కాలువల్లో పూడిక తీయించినట్లు పంచాయతీ కార్యదర్శి మహేందర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ఆయనతో పాటు కారోబార్ ముదసిర్ హుస్సేన్ ఉన్నారు.

# నూతనంగా నియమితులైన మంత్రులను మర్యాద పూర్వకంగా కలిసిన ముధోల్ శాసన సభ్యులు పవర్ రామారావు పటేల్

**ముధోల్ జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:** హైదరాబాద్ నగరంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో నూతనంగా మంత్రి పదవులు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామి , అడ్లూరి లక్ష్మణ్ లను మర్యాద పూర్వకంగా కలిసిన ముధోల్ శాసన సభ్యులు రామారావు పటేల్. సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు.



# నో టు డ్రగ్స్ - ఎస్ టు యోగ

**మంచిర్యాల టౌన్,జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నో టు డ్రగ్స్- ఎస్ టు యోగ అనే నినాదంతో ఎన్సిసి ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా



దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల ప్రిన్సిపల్ డాక్టర్ వి చక్రపాణి మాట్లాడుతూ యోగా అనేది మన జీవితంలో ఒక భాగం కావాలి అని కోరారు. ఇప్పటినుంచి ప్రారంభిస్తే భవిష్యత్తు బాగుంటుంది అన్నారు.ఈ ఒక్కరోజే చేసి మానేయకుండా,ప్రతిరోజు యోగా చేస్తే అద్భుతమైన ఫలితాలను అందించుకోవచ్చు అన్నారు.కళాశాల ఎన్సిసి టేకర్ జాడి మహేష్ కుమార్ మాట్లాడుతూ యోగా మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన అమూల్యమైన బహుమతి అన్నారు.యోగా మనసు,శరీరం,ఆలోచన చర్య యొక్క ఐక్యతను కలిగి ఉంటుంది అన్నారు.మన ఆరోగ్యం,మన శ్రేయస్సుకు విలువైన సమగ్ర విధానం అన్నారు.యోగా కేవలం వ్యాయామం గురించి కాదు, ఇది మీతో,ప్రపంచంతో ప్రకృతితో ఏకత్వ భావాన్ని కనుగొనే మార్గం అన్నారు.ఈ సందర్భంగా సివి రామన్ డిగ్రీ కళాశాల ఎన్సిసి లెఫ్టినెంట్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ 32 టి బెటాలియన్ ఆదిలాబాద్ వారి ఆజ్ఞానుసారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాలలో ఎన్సిసి తరపున అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల బృందానికి ఇతర ఎన్ సి సి విద్యార్థులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల,లక్సెట్టిపేట కామర్స్ అధ్యాపకులు జాడి శంకరయ్య విద్యార్థులు,అధ్యాపక బృందం చేత యోగ ఆసనాలు వేయించారు.జిల్లా ఆంటీ డ్రగ్ కోఆర్డినేటర్ డాక్టర్ రావికంటి గోపాలకృష్ణ విద్యార్థుల చేత నోటు డ్రగ్స్ ఎస్ టూ యోగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల పరిసర ప్రాంతాల్లోని ఎన్ సి సి విద్యార్థులు,ఎన్ సి సి ఆఫీసర్, విద్యార్థులు,ఉపాధ్యాయుల, కళాశాల సిబ్బంది, తదితరులు పాలుగోన్నారు.

## రూ..263.93 కోట్లు రైతుల ఖాతాలో జమ
### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో రైతు భరోసా పథకం లో భాగంగా1,68,238 రైతులకి గాను 342.3 కోట్లు కేటాయించడం జరిగినదనీ,కాగ శనివారం వరకు 1,48,342 మంది రైతులకి గాను 263.93కోట్లు వారి ఖాతాల లో జమ చేయటం జర్గిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.ఇంకా పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలలో ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమచేస్తుందని అన్నారు.

## బాలికల వసతి గృహ నిర్మాణానికి భూమి పూజ

**గుడిహత్నూర్, జూన్ 22,మేజర్ సూర్య న్యూస్:**

మండల కేంద్రంలోని గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రెండు కోట్ల 30 లక్షల ప్రధానమంత్రి జన్ మన్ నిధులతో బాలికల కొరకు నూతన వసతి గృహ నిర్మాణానికి ఎంపీ నగేష్ మరియు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టరు వసతి గృహాన్ని నాణ్యతతో నిర్మించాలన్నారు.పనులను వేగవంతం చేసి మండలంలోని పేద ప్రజల పిల్లలకు వసతి గృహాన్ని త్వరగా అందుబాటులోకి తేవాలన్నారు. అనంతరం పాఠశాలను సందర్శించి కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ. ఉదయ్ రావు రాథోడ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాచకొండ దేవి దాస్ ,బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజా రెడ్డి, నాయకులు తిరుమల గౌడ్, కేంద్రే శివాజీ, ఆడే శీలా, సంజు ముండే, కేంద్రే జ్ఞాను,వామన్ పటేల్, షేక్ జమీర్, శైలేందర్, భీం రావ్ జాదవ్, రమేష్ జాదవ్, గణేష్ పటేల్ సుసానే సిద్ధార్థ్ ,గఫార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల,జూన్21,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు వైశ్య భవన్ నందు,ఓం అష్టోత్తర యోగా పీట్,స్వామి వివేకానంద యోగా ట్రస్ట్,ఫిట్నెస్ సెంటర్ బాయ్స్ హై స్కూల్,వాసవి క్లబ్ మంచిర్యాల,వాకర్స్ క్లబ్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యోగ, ప్రాణాయామ యొక్క గొప్పతనాన్ని తెలుపుతూ,ఆరోగ్యంశాంతి యొక్క సందేశం ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటారని, ఈ రోజు యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా తెలియజేస్తుందని,భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014లో ఐక్యరాష్ట్రసమితిలో ఈ ప్రతిపాదన చేశారని,యోగా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని,ఇది ఒత్తిడిని తగ్గించి, మనస్సును శాంతపరుస్తుందని,యోగా భారతదేశ సాంప్రదాయ విజ్ఞానంలో ఒక భాగమని,ఇది శరీరాన్ని సమతుల్యం చేస్తూ, శ్వాస నియంత్రణను మెరుగుపరుస్తుందని,





అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా ప్రపంచవ్యాప్తంగా యోగా పట్ల అవగాహన పెరుగాలని, ప్రతి ఏటా ఒక థీమ్‌తో ఈ రోజును జరుపుకుంటారని, 2025 థీమ్ "సామరస్యం కోసం యోగా"గా నిర్ణయించారని,ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తారని పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో యోగా సెషన్లు జరుపాలని యోగా ద్వారా ఆరోగ్యం, శాంతి, సామరస్యం సాధ్యమవుతాయి. ఇది వ్యక్తులను సమాజంతో సమన్వయం చేస్తుందని, రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ యోగ చేయాలని,యోగా అన్ని వయసుల వారికి ఉపయోగకరమని,.ప్రతి ఒక్కరూ యోగాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని ఇది శరీరాన్ని ఫిట్‌గా ఉంచుతుందని మానసిక ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంచుతుందని అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆరోగ్యవంతమైన జీవనశైలిని ప్రోత్సహిస్తుందని,ఈ రోజు యోగా యొక్క విలువను మరింతగా తెలియజేస్తుందని, యోగా గురువులు తెలియజేశారు. తదనంతరం మూడు సంవత్సరాల చిన్నారుల నుంచి తొంభై సంవత్సరాల ముసలి వరకు యోగ ఆసనాలతో పలువురుని అలరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు గుండా విజయ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ముక్త వేణుగోపాల్,కోడూరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై
### అదనపు కలెక్టర్ కీలక ఆదేశాలు

**నిర్మల్,జూన్21,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరింత వేగంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు.శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ



మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ రెండో దశ ఇండ్లకు సంబంధించిన మార్కింగ్, గ్రౌండింగ్ పనులను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన స్థలాల్లో నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ, పనులపై అధికారులు స్పష్టతతో వ్యవహరించాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) లబ్ధిదారుల ఓటిపి వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, ఇందుకోసం వార్డు స్థాయి అధికారులకు నియోజకవర్గాల వారీగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. పట్టణాల్లో నిర్మాణ పనుల ప్రగతిపై అధికారులందరూ నివేదికలు సమర్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్,గృహ నిర్మాణ,మున్సిపల్ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ బ్యాచ్ లో
## ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ
### - జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు రాజేశ్వరి

**మంచిర్యాల,జూన్ 21, సూర్య మేజర్ న్యూస్ :** యు.పి.ఎస్.సి. సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్, మెయిన్స్) బ్యాచ్ లో ప్రవేశం కొరకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు రాజేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయల లోపు ఉండి, ఏదైనా గ్రాడ్యుయేషన్/ ప్రొఫెషనల్ డిగ్రీ కలిగిన షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు (బి.సి.ఇ, దివ్యాంగులు కలుపుకొని) నిరుద్యోగ అభ్యర్థులు జూలై 7, 2025 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 2025 - 26 సంవత్సరానికి గాను తెలంగాణ ఎస్. సి., ఎస్. టి. స్టడీ సర్కిల్ - హైదరాబాద్ లో 10 నెలల వ్యవధికి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ అందించడం జరుగుతుందని, జూలై 13 వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాల కొరకు http://tsstudycircle.co.in లో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రైతు భరోసాలో 1 లక్షా 44 వేల 307 మంది రైతుల
# ఖాతాలలో నగదు జమ
### - జిల్లా వ్యవసాయ అధికారి కల్పన

**మంచిర్యాల,జూన్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకంలో



భాగంగా 1 లక్షా 44 వేల 307 రైతుల ఖాతాలలో 165 కోట్ల 53 లక్షల 14 వేల 87 రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా 1 లక్షా 48 వేల 890 మంది రైతులకు సంబంధించిన 189 కోట్ల 70 లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని, 1 లక్షా 44 వేల 307 రైతుల ఖాతాలలో 165 కోట్ల 53 లక్షల 14 వేల 87 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి - ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**వాంకిడి, జూన్ 21,సూర్య మేజర్ న్యూస్**

శాంతి భద్రతలకు విగాథం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. శనివారం వాంకిడి పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వివిధ సమస్యలతో వచ్చే ఫిర్యాదు దారులతో బాధ్యతగా వెలగాలని, సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదు అయిన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాల పడకుండా ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేయాలని అన్నారు. ఆయన వెంట సిఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తా

## - ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేల తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం మావల రైతు



వేదికలో 37 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్య అథితిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందిస్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాలు ఎవైన పేదల సంక్షేమమం కోసమే పని చేస్తాయన్నారు. ప్రభుత్వ పథకాలను పొందడానికి దళారులను నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో మావల మండల తహసిల్దార్, అధికారులు, బిజెపి నాయకులు రవి రెడ్డి,సతీష్, దశరథ్,నాందేవ్ తదితరులు ఉన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## పలు ప్రభుత్వ కార్యాలయంలో యోగ దినోత్సవవేడుకలు

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్**
యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని పలువురు అధికారులు




అభిప్రాయపడ్డారు. ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే విధులు సక్రమంగా నిర్వహించగలము అని సిబ్బందికి అధికారులు సూచించారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఎంపీడీవో మల్లేష్ ఉపాధ్యాయులు యోగ కార్యక్రమం నిర్వహించగా తిర్యాని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది, భీమారం ఉన్నత పాఠశాలలో స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

## - బ్యాంక్ మేనేజర్ జాడి కృష్ణ

**వాంకిడి ,జూన్ 21,సూర్య మేజర్ న్యూస్**
బ్యాంకు ద్వారా అందించే రుణాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ జాడి కృష్ణ



అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామీణ బ్యాంకు ఆవరణలో బ్యాంకు ద్వారా అందిస్తున్న రుణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిజిబి బ్యాంకు ఆధ్వర్యంలో గృహ, విద్యా, మార్టిగేజ్, సోలార్ ప్యానల్,వాహన, పంట, మహిళ సంఘాలు, వ్యాపార రుణాలు తక్కువ వడ్డీ రేట్లతో అందించడం జరుగుతుందని తెలిపారు. ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాసెసింగ్ ఆఫీసర్ సంధ్య. ఫీల్డ్ ఆఫీసర్ శ్రీముఖ్,బ్యాంకు సిబ్బంది,ఖాతాదారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి ..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**
విద్యార్థినీ, విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, ఆర్.ఓ. ప్లాంట్, హాజరు పట్టికలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని





తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు నూతన మెనూ అమలు చేస్తూ సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యత గల నిత్యవసరాలను వినియోగించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. మూత్రశాలలు, తరగతి గదులు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య నిర్వహణపై పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడి బయట ఉన్న పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతి నెల 3వ శనివారం రోజున పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, వారందరితో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాలలో నెలకొన్న సమస్యలు, విద్యార్థులకు గల ఇబ్బందులపై చర్చించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థుల పఠన ట్టణ సామర్థ్యాలను పరిశీలించి వారితో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు తమతో పాటు చదువుకుని పాఠశాలకు రానివారిని గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ ఒకరు మృతి

**వాంకిడి ,జూన్ 21,సూర్య మేజర్ న్యూస్**
భార్య పుట్టింటికి వెళ్లిపోయిందని ఆత్మహత్యకు పాల్పడిన ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని శివకేశవ్ నగర్ కు చెందిన ఇటన్కార్ శంకర్(27) నాలుగేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. కాగా గత కొంత కాలంగా మద్యానికి బానిసై తరుచూ భార్యతో గొడవ పడేవాడు. దీంతో సహనం కోల్పోయిన భార్య 2 నెలల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. మనస్తాపానికి గురైన శంకర్ ఈ నెల 18న మద్యం తాగిన మత్తులో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి తల్లి' ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# యోగా సాధనతో ఆరోగ్యం

## - జైలు పర్యవేక్షణ అధికారి జె.ప్రేమ్ కుమార్

**ఆసిఫాబాద్,జూన్ 21, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రతిరోజు యోగా సాధన ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని జైలు పర్యవేక్షణ అధికారి జె .ప్రేమ్ కుమార్ తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జైలులో సిబ్బంది, ముద్దాయిలతో యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా జైలు పర్యవేక్షణ అధికారి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకున ఈ నెల 10వ తేదీ నుండి 21వ తేదీ వరకు జైలులోని ముద్దాయిలు, సిబ్బందితో ప్రతిరోజు యోగాసనాలు సాధన చేయించడం జరిగిందని తెలిపారు. శనివారం రోజున యోగా శిక్షకుడు దొడ్డజీ ఆధ్వర్యంలో యోగాసనాలు సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది పాల్గొన్నారు.



# జూలై 7 తారీకున దండోరా జెండాలను ఎగరవేయాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి గుండా థామస్

**తిర్యాని సూర్య మేజర్ న్యూస్**
తిర్యాని మండలంలో జూలై 7 తారీకున దండోరా జెండాలని ఎగరవేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి గుండా థామస్అన్నారు. మండల పరిధిలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి రేగుంట మహేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్మించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి గుండా థామస్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ 30 సంవత్సరాలు ఉద్యమం పోరాటంలో అనేక ప్రాణ త్యాగాలు జైలు శిక్షలు,లాటి దెబ్బలకు గురై వర్గీకరణ సాధించుకున్నామని తెలిపారు. ఆత్మగౌరవం సమానత్వం కాపాడడం కొరకు ఎమ్మార్పీఎస్ నాయకులు ముందుకు రావాలని సూచించారు. గ్రామస్థాయిలో నూతన కమిటీలు నిర్మించాలని ప్రతి మాదిగ పల్లెలో జెండా గద్దెలు నిర్మనిర్మించుకొని అన్ని కుల సంఘాల నాయకులను, అన్ని రాజకీయ పార్టీ నాయకులును మర్యాదపూర్వకంగా పిలిపించుకొని జూలై 7 తారీకున దండోరా జెండాలను ఎగరవేయాలని పేర్కొన్నారు. మండల ఇన్చార్జిగా లింగంపల్లి ప్రభాకర్ కో ఇన్చార్జిలుగా మెరుగు వెంకటేష్ కరిగంటి బాపు మల్యాల అశోక్ దేవునూరి నరసయ్య జిల్లపెల్లి అంజన్న మెరుగు సత్తయ్య జూల శివకుమార్ నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జీవో 49 ను పునః పరిశీలించాలని

## పి సి సి ఎఫ్ కు ఎమ్మెల్యేల వినతి

**కాగజ్నగర్ ,జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:** టైగర్ కంజర్వేషన్ రిజర్వు ప్రతిపాదనను పునఃపరిశీలించాలని పిసిసిఎఫ్ (ప్రొటెక్షన్,విజిలెన్స్ &చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డన్ ఏలుసింగ్ మేరుని కోరిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.హైదరాబాద్‌లో శనివారం అరణ్య భవన్లో పీసీసీఎఫ్( ప్రొటెక్షన్, విజిలెన్స్ & చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డన్) ఏలుసింగ్ మేరు ని కలిసిన సిర్పూర్ శాసన సభ్యులు డా పాల్వాయి హరీష్ బాబు ,ముధోల్ శాసన సభ్యులు రామారావు పటేల్. ఈ సందర్భంగా కుమురంభీం టైగర్ కంజర్వేషన్ రిజర్వు జీవో(జీవో నం.49) ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కుమురంభీం జిల్లాను టైగర్ కంజర్వేషన్ రిజర్వుగా ప్రకటించడంతో ఆదివాసీలు,గిరిజనేతరులు,ప్రజల్లో అనేక అనుమానాలు అపోహలు ఏర్పడ్డాయని,ఈ టైగర్ కంజర్వేషన్ రిజర్వు జీవో (జీవో నం.49)వలన అభివృద్ధికి ప్రతిబంధకంగా మారుతుందని తెలియజేశారు. వెంటనే జీవో (జీవో నం.49)ను నిలుపుదల చేసి ఈ ప్రతిపాదనలను పునఃపరిశీలించాలని కోరడం జరిగింది.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్:**
వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల కలెక్టర్ చాంబర్ లో మున్సిపల్ కమిషనర్లతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలపై సంబంధిత శాఖల అధికారులతో పెండింగ్ కు



గల కారణాలపై సమీక్షించి త్వరగా పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అధికంగా వస్తున్న అంశాల సంబంధిత దరఖాస్తులపై తీసుకున్న చర్యలతో నివేదిక అందించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపై వచ్చే దరఖాస్తులపై సంబంధిత అధికారుల సమన్వయంతో తక్షణమే చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచిత ఇసుక సరఫరా, పారిశుద్ధ్యం, అనుమతి లేని నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, వన మహోత్సవం అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీధి దీపాలు, కూడళ్లలో విద్యుత్ దీపాల నిర్వహణపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శివాజీ, ఇతర మున్సిపాలిటీల కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో

## ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**మంచిర్యాల, జూన్ 21, సూర్య మేజర్ న్యూస్ :**
11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో 100 మందికి పైగా విద్యార్థులతో యోగా విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్ మాట్లాడుతూ యోగా ప్రత్యేకతను, యోగాభ్యాసం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఏజిఎం అరవిందరెడ్డి మాట్లాడుతూ ప్రాణాయామం, సూర్య నమస్కారాల గురించి వివరిస్తూ యోగాభ్యాసం గొప్పదనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్, సి-ఇన్‌చార్జ్, బిపిఎల్ ఇన్‌చార్జ్, సీనియర్ పిఇటి రాజేందర్, ఇతర పిఇటిలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం-ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ జూన్ 21,సూర్య మేజర్ న్యూస్:** యోగాతో సంపూర్ణ



ఆరోగ్యం లభిస్తుందని అదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు ప్రపంచ యోగ దినోత్సవం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హెడ్ క్వాటర్స్ ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమానికి హాజరైన 300 పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి సామూహికంగా యోగ ఆసనాలు వేశారు ఈ సందర్భంగా అఖిల్ మహాజన్ ఎస్పీ మాట్లాడుతూ యోగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు ఒత్తిడిని తగ్గించడంలో యోగ ఉపయోగపడుతుందని ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది యోగి తమదైనందిన జీవితంలో బాగా చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, ఇన్స్పెక్టర్లు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది, యోగ అధ్యాపకులు పోలీసు ఏఎస్ఐ రమేష్, మరియు కానిస్టేబుల్ రాజు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**





**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసాతో రైతన్నలు సాగుకు సన్నద్ధమవుతున్నారని, ఖాతాలలో నగదు జమ కావడంతో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. రైతు రుణమాఫీ, సన్నరకం వడ్లకు బోనస్, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరణ, ఖరీఫ్ పంటల సాగుకు ఆర్థిక సహాయం అందిస్తూ రైతు భరోసా అమలు కార్యక్రమాల ద్వారా రైతు సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

**అన్నదాతలకు అండగా....**

ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తూ పత్తి, కందులు, జొన్న పంటలతో పాటు ఇతర వాణిజ్య, కూరగాయల పంటల సాగును ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ లో ఆయా పంటలు సాగు చేసేందుకు రైతులు సమాయత్తమవుతున్నారని, తదానుగుణంగా సాగుకు ఆర్థిక అవసరాలు తీర్చేందుకు రైతు భరోసా పథకం క్రింద రైతుల బ్యాంకు ఖాతాలలో ఆర్థిక సహాయం జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 1 లక్ష 42 వేల 386 మంది రైతులకు 264 కోట్ల 30 లక్షల రూపాయల పెట్టుబడి సహాయం అందించవలసి ఉండగా శనివారం నాటికి 1 లక్ష 27 వేల 161 మంది రైతుల ఖాతాలలో 213 కోట్ల 90 లక్షల 10 వేల 732 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ/ నిషేధిత విత్తనాల నివారణకు ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని, ఖరీఫ్ సాగులో యూరియా ఇతర అవసరమైన అన్ని విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. సాగులో నూతన పద్ధతులు, ఆధునిక యంత్రాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల పేరిట కార్యక్రమాన్ని నిర్వహించిందని, ఇప్పటికే జిల్లాలోని రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని పండించిన వారి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పూర్తి స్థాయిలో ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. నిర్ణయించిన మద్దతు ధర పూర్తిగా చెల్లించడంతో పాటు సన్నరకం వడ్లు విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 15 మండలాలలో గల రైతుల వద్ద నుండి ఎలాంటి పరిమితులు విధించకుండా విజయవంతంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు. పాత రైతులతోపాటు నూతనంగా పట్టా పాసు పుస్తకాలు పొందిన రైతులకు ఎలాంటి పరిమితులు విధించకుండా నగదు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

**ఫోర్జరీ, చీటింగ్ కేసులో**

# నిందితుడి అరెస్ట్, రిమాండ్

**నాలుగు ప్లాట్‌లను 3.30 లక్షలకు అమ్మిన నిందితులు - భార్యాభర్తల పై కేసు నమోదు,**
**- వాకులాభరణం ఆదినాథ్ అరెస్ట్,భార్య రజిని పరారీ- వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**




**ఆదిలాబాద్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :**
ఇళ్ల స్థలాల విక్రయాలలో పత్రాల ఫోర్జరీ చీటింగ్ చేసిన కేసులోనిందితుడు ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బిజెపి నేత, వకుళాభరణం ఆదినాథను అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కేసులో మరో ముద్దాయి వకుళాభరణం ఆదినాథ్ భార్య రజిని పరారీలో ఉన్నట్లు శనివారం మావల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. బాధితురాలు శోభ మురార?ర్ భర్త నందకిషోర్ మురార్కర్, తేదీ 19. 6. 2025 నా మావల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా నిందితుడు వాకులభరణం ఆదినాథ్ ను అరెస్టు చేయగా తన భార్య వాకులాభరణం రజిని పరారీలో ఉన్నారని అన్నారు. 2010 సంవత్సరంలో ఖానాపూర్ శివారులో గల ఫారెస్ట్ భూమిని తన పేరుతో ఉందంటూ నమ్మించి ప్లాట్లు చేసి విక్రయించగా, అందులో నాలుగు ప్లాట్లు నంబర్స్ 57, 58, 59 ,60 లను మూడు లక్షల 30 వేలకు బాధితురాలు కొనుగోలు చేసిందన్నారు. ఈ విషయంపై 2022లో ఫారెస్ట్ అధికారులు తమ ఆ దీ, న ం లో క ి తీసుకున్నారని,అది ఫారెస్ట్ భూమి అని బాధితులకు తెలిసి ఆందోళనకు గురయ్యారని తెలిపారు. ఈ సందర్భంలో బాధితులు తమ డబ్బులను తిరిగి ఇవ్వాలని, ఫారెస్ట్ భూమిని తమకు డబ్బులకు అమ్మారని నిందితులను అడగగా వారు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ కోర్టులో చూసుకోవాలని, మీకు నచ్చిన వారికి చెప్పుకోమని బెదిరించడంతో, బాధితులకు ఫోర్జరీ,మోసం చేశారని తెలియజేశారు. ఈ విషయంపై మావల పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 289/25 తో కేసు నమోదు అవ్వగా సెక్షన్లు 420,467,468,471,290, 506 %తీ/ష% 34 ఐపిసి కింద కేసు నమోదు చేసి, విచారణ చేయగా ప్రధాన నిందితుడు వకుళాభరణం ఆధినాద్ ను అరెస్టు చేసి న్యాయమూర్తి ముందు ఉంచగా 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్కు పంపడం జరిగిందని తెలిపారు.అతని భార్య రజిని పోలీసులకు దొరకకుండా పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులను, ఫారెస్ట్ అధికారులను విచారణ చేయగా అది ఫారెస్ట్ భూమి అని తేలిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. భూ అక్రమార్కులపై ఉక్కు పాదం మోపి దిశగా ఆదిలాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలను తీసుకుంటుందని, ప్రజలను మోసం చేస్తూ, పత్రాలను సృష్టిస్తూ ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**రామకృష్ణాపూర్, జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు గద్దెరాగడి విలేజ్ రోడ్డు సుమారు 315 మీటర్ల మెటల్ రోడ్ (డబ్ల్యూ బి ఎం రోడ్డు ) 5 లక్షల పట్టణ ప్రగతి,15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో రోడ్డు పనులను శనివారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభిన పట్టణ అధ్యక్షులు పల్లె రాజు,పిన్నింటి రఘునాథ్ రెడ్డి, 8వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి



మాట్లాడుతూ.. కార్మిక,ఉపాధి కల్పన,గనులు, శాఖ మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డుకి మున్సిపల్ జనరల్ నిధుల నుంచి రూ.8 లక్షల శాంక్షన్ చేయించారని వాటితో మెటల్ రోడ్డు, సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్నామని తెలియజేస్తూ మంత్రి వివేక్ వెంకట స్వామికి కృతజ్ఞతలను తెలిపారు. అదేవిధంగా క్యాతనపల్లి 7,8,9,10 వార్డులలో గత 18 నెలల నుంచి మంత్రి చొరవ తో డ్రైనేజీ నాలాలు, సీసీ రోడ్డు పనులు శరవేగంగా పూర్తి చేయిస్తున్నారని,మౌలిక సదుపాయలకు మొదటి ప్రాధాన్యత ను కల్పిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ గద్దెరాగడి కాంగ్రెస్ నాయకులు ఆకుల వెంకటస్వామి, పందిరి లింగయ్య, కుర్మ సుగుణాకర్, కునారపు శివ, కుర్మ సురేందర్, కనకం వెంకటేశ్వర్లు, అనవేణి సత్యం, బింగి రమేష్, పోలవేణి చందు, చాపిడి సందీప్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## భీమిని పి హెచ్ సి లో యోగా అభ్యాసం

**భీమిని, జూన్21,సూర్య మేజర్ న్యూస్:**

అంతర్జాతీయ యోగ దినోత్సవం లో భాగంగా శనివారం దశబ్ది ఉచ్చ వాలను పురస్కరించుకొని భీమినీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అవగాహనా, యోగ అ భ్యాసం చేయడం జరిగినదని వారు ప్రకట న



లో తె లిపారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్ సి హెచ్ ఓ జలపతి, ఎ ఎన్ ఎం లు, యోగ ట్రైన ర్ డి .ఉమశంకర్ ,హెచ్ వి ఇందిరా.. పాల్గొన్నరు ,యోగ ద్వారా మానసిక సమస్యల తో పాటు మంచి నిద్ర ఇబ్బందులు లేనటువంటి ఆరోగ్యం కలుగుతుంది అనీ ఈ సందర్బంగా వారు తెలిపారు

## యోగా ప్రాముఖ్యత వివరించిన ప్రిన్సిపల్ శ్రీదేవి

**కాగజ్నగర్, జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:**

గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగ జ్ నగర్ లో ఎన్ ఎస్ ఎస్ ప్రో గ్రామ్ ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ యోగా డే లో ప్రిన్సిపాల్, స్టాఫ్ మరియు స్టూడెంట్స్ కు సీనియర్ యోగా గురువు కొంగ సత్యనారాయణ యోగా యొక్క



గొప్పతనమును గురించి వివరించి, దాని వల్ల కలిగే ప్రయోజనాలు చాలా క ూ ల ం క ష ం గా వివరించారు, స్టాఫ్ మరియు విద్యార్థులతో యోగాసనాలు ప్రాక్టీస్ చేయించడం జరిగింది. గత 30 సం.రాలుగా వారు సమాజ హితం కొరకు ఈ సేవలు చేస్తున్నట్టుగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి యోగా ప్రాధాన్యత గురించి వివరించి ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ యోగా చాలా ప్రాచీన అద్భుతమైన కళ అని దాన్ని గురించి తెలుసుకుని ఆచరించడం వల్ల ఆరోగ్యపరంగా చాలా ప్రయోజనాలు ఉంటాయి అని వివరించారు. ఈ కార్యక్రమం లో లెక్చరర్లు శారద, రాజేశ్వర్, డాక్టర్.దేవేందర్, బి.వెంకటేశ్వర్లు, రోస్ మేరీ, నాన్ టీచింగ్ స్టాఫ్ సత్యనారాయణ, తిరుపతి, రజిత, భాస్కర్, పుష్ప .పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తమ జీవనశైలిలో యోగా అలవర్చుకోవాలి

### - జిఎం జి దేవేందర్

**మందమర్రి, జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:**

ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవన శైలిని గడపడానికి ఒక శక్తి వంతమైన, అమూల్యమైన సాధనం యోగా మాత్రమేనని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ పేర్కొన్నారు. 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలోని



అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో, జనరల్ మేనేజర్ కార్యాలయంలో, డిస్పెన్సరీ, సింగరేణి పాఠశాల మైదానంలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శనివారం జిఎం కార్యాలయంలో యోగా ఆసనాలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ యోగా శరీరం, మనస్సు, ఆత్మకు మధ్య సమతుల్యతను సాధించే ప్రాచీన భారతీయ సంప్రదాయ విధానమని అన్నారు. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను భాగం చేసుకోవాలని, ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించడంలో ఎంతో తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి రోజూ ఒక గంట సమయాన్ని కేటాయించి యోగ సాధన చేయాలని, తద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగు తుందన్నారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉంటేనే ఇమ్యూనిటీ పెరగడంతో పాటు ఇన్ఫెక్షన్స్ కూడా రాకుండా ఆరోగ్యంగా ఉ ం టా వ ు న్నా ర ు . ఉరుకుల పరుగుల జీవితంలో ఆనందానికి దూరమై అనారోగ్యానికి చేరువవుతున్నారని అన్నారు. ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సింగరేణి సంస్థ మూడుపువ్వులు, ఆరుకాయలుగా ఉత్పత్తి ఉత్పాదకత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, సీనియర్ పిఓ శంకర్, అధికారులు, ఉద్యోగులు , యోగ మాస్టర్ ముల్కల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో

లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ స్వరూప రాణి - దేవేందర్ అధ్యక్షతన 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఇల్లందు క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



స్వరూప రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ దిన చర్యలో ఒక గంట సమయాన్ని కేటాయించి యోగాను చేసినట్లయితే మీ ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సభ్యులు, యోగ మాస్టర్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర సాధనలో తన అమూల్యమైన సలహాలు సూచనలు చేస్తుంది రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించు కొని రామకృష్ణాపూర్ విటల్ నగర్ లోగల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి రామకృష్ణాపూర్ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది, సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్ లు మాట్లాడుతూ . ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కార్యచరణలు చేపడుతూ తెలంగాణ మేధావులకు, విద్యావంతులకు ,యువకులకు, సబ్బండ వర్గాలకు ప్రత్యేక తెలంగాణను సాధించుకుంటే




తెలంగాణ ప్రజలకు కలిగే మేలు గురించి వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ నా ధ్యేయమంటూ తన చివరి శ్వాస వరకు పాటుపడిన ప్రొఫెసర్ జయశంకర్ పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ వారి విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదెలు, జిలకర మహేష్, అనిల్ రావు, అలుగుల సత్తయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిన కుమార్, జంజుపల్లి శశి, నందిపేట సదానందం, మీనయ్య, యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, గాజుల చంద్రకిరణ్ గోన రాజేందర్, దేవి సాయి కృష్ణ, కలీం,దినేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు నిత్య జీవితంలో యోగ, వ్యాయామం అలవర్చుకోవాలి

### - ఎఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు యోగ దినోత్సవం నిర్వహించిన జిల్లా ఎస్పీ

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏఆర్ పోలీస్ హెడ్ కోటర్స్ నందు శనివారం రోజున ప్రపంచ యోగ దినోత్సవంను జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని, యోగాసనాలు వేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బంది కి యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రకృతి సిద్ధమైన శక్తిని అందిస్తు%శీ%దని, ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా అనేది, మన నడక దినచర్యలో భాగం కావాలని, మన పోలీసుల ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. 2015వ సంవత్సరం జూన్21వ తేదీన మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా యోగాడేగా జరుపుకున్నాము. భారతీయ సంస్కృతిలో యోగా చాలా ప్రత్యేకమైనది. దీనిని పతంజలి చక్కగా వివరించారు. ఆచారంలో మనిషి విశిష్టమైన సాధన చేయడానికి యోగా ప్రాముఖ్యత చాలా ఉంటుంది. చక్కటి యోగా సాధన ఉంటే, మనిషి తన ఆరోగ్యాన్ని



కాపాడుకోగలము. ఇంకా మనో నియంత్రణకు మూలమైన ప్రాణాయమం యోగాలో తెలిపింది%ొ %మన పోలీస్ డ్యూటీస్‌లో ఒత్తిడిని తగ్గించటానికి యోగ చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. రోజు వారిగా వ్యాయామం, యోగ చేయడం తో ఒత్తిడిని తగ్గిస్తుంది. ధ్యానం, శ్వాస సాధనాల వలన మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఆత్మవిశ్వాసం మరియు దృఢ నిశ్చయం పెరుగుతాయి. యోగా వల్ల మనపై మనకు విశ్వాసం కలుగజేస్తుంది. యోగా చేయడం వల్ల దేహానికే కాకుండా మనసును కూడా శుద్ధి చేస్తుంది. శారీరక మానసిక ఆరోగ్యానికి యోగ ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యం కావున పోలీస్ అధికారులు సిబ్బంది వ్యాయామం యోగ లాంటిది నిత్యజీవితంలో అలవాటుగా మార్చుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్నగర్ డిఎస్పి రామానుజం, డి.సి.ఆర్బి డి.ఎస్.పి విష్ణుమూర్తి, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలి

**– ఆర్ సి ఓ సేరు శ్రీధర**

**లక్షెట్టిపేట జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:**

ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం చాలా ఉందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్ సి ఓ సేరు శ్రీధర్ సూచించారు. శనివారం లక్షెటిపేట పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ కౌన్సిలింగ్ ప్రక్రియకు హాజరయ్యారు. కౌన్సిలింగ్ అనంతరం ఉపాధ్యాయ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిరంతరం విద్యార్థులకువెలుగునిచ్చే కొవ్వొత్తిలా ఉండడానికి ప్రయత్నించాలన్నారు. విద్యా సంవత్సరం ఆరంభమైందని ఇప్పటినుండి ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల చాలా శ్రద్ధ కనబరిచి వారిని నిష్ణాతులను తయారు చేయాలన్నారు. సిలబస్ ముగిసిందా



మామ, అనిపించామా అని అనుకోకుండా చెప్పిన పాఠ్యాంశాల పట్ల విద్యార్థులకు తిరిగి మళ్లీ వారిని ప్రతి పాఠ్యాంశాన్ని చదివించేందుకు కృషి చేయాలన్నారు. అలాంటప్పుడే మంచి ఉత్తీర్ణత శాతం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు చదువు చదివే ముఖ్యమని ఆయన సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత విద్య సంవత్సరం సి ఓ ఈ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా పలు రకాల పాఠ్యాంశాల లో భాగంగా ప్రయోగాలతో వాటికి విద్య నేర్పించినట్లయితే వారు కూడా శ్రద్ధగా చదవడానికి ప్రయత్నిస్తారని తెలిపారు. తమ గురుకులాల్లో ఇక్కడికి నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, కొద్దిగా వారి మేధాశక్తిని ఉపయోగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం పలు అంశాలపై ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రోనాల్డ్, ఏటీపీ తిరుమల్ తో పాటు పాఠశాల, కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ ప్రతిభ కు గుర్తింపు

నిర్మల్ జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:

లోక్ అదాలత్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిడిఒ, ఏపిపి లకు ప్రశంస పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల. జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా నిర్మల్ జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో విచారణలో ఉన్న మరియు కోర్టు పరిధిలో ఉన్న కేసుల పరిష్కారంలో ప్రత్యేక కృషి చేసిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ లోక్ అదాలత్ లో మొత్తం మూడువేలకు పైగా కేసులు వివిధ విభాగాలలో రాజీ పద్ధతిలో పరిష్కరించబడినవి. ఈ కేసుల పరిష్కారంలో పోలీస్ శాఖలోని అయిదుగురు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, ముగ్గురు లైజెనింగ్ ఆఫీసర్లు, 27 మంది కోర్టు కానిస్టేబుళ్లు విశేష కృషి చేసి ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడంలో ముఖ్యపాత్ర పోషించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ..కష్టపడి పని చేసి ప్రతిభ కనబరిచిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుంది. ఎటువంటి బాధ్యతను అప్పగించినా మన పోలీస్ సిబ్బంది పూర్తి నిబద్ధతతో పని చేస్తారు. వారి సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలు, అందజేసామని పేర్కొన్నారు. ప్రస్తుత కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇది ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని, లోక్ అదాలత్ వేదికగా ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించడంలో పోలీసుల పాత్ర మరింత బలపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ,నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ,ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్,ఆర్ ఐ లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, లైజెనింగ్ ఆఫీసర్లు, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.








## నేనున్నంత వరకు విద్యా, వైద్యానికి అండగా ఉంటా - ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**లక్షెట్టిపేట, జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:**

విద్య, వైద్యానికి నేనున్నంత వరకు అండగా ఉంటానని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. కార్పొరేట్ స్కూల్స్, కాలేజస్ లలో లేనటువంటి మౌళిక సదుపాయాలతో కూడిన భవనాలు నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా నిలిచేలా లక్షెత్తిపేటలో భవనాన్ని నిర్మించడమే కాకుండా నాణ్యమైన విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. సుమారు 1000 కి పైగా విద్యార్థులు ఈ ఏడాది అడ్మిషన్స్ అయ్యేలా ప్రయత్నం చేయాలని ఉపాధ్యాయ, అధ్యాపకులకు సూచించారు. కేవలం బిల్డింగ్ నిర్మాణమే కాకుండా నిష్ణాతులు అయినా టీచర్స్, లెక్చరర్స్ ఆధ్వర్యంలో విద్యా బోధన ఉంటుందని హామీ ఇచ్చారు. అంతేకాకుండా త్వరలోనే హాస్టల్ సౌకర్యం కూడా అందుబాటులోకి తెస్తామన్నారు. రాబోయే రోజుల్లో నీట్, ఐఐటీ, జె ఈ ఈ లాంటి పోటీ పరీక్షలకు విద్యార్థులు ప్రిపేర్ అయ్యేలా కోచింగ్ కూడా ఏర్పాటు చేస్తామని వివరించారు. అంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి పనులు వేగవంతం చేయాలని సూచనలు చేశారు. వచ్చే నెల 3 న ఆసుపత్రి భవనం ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,నాయకులు నాగభూషణం, ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, గడ్డం త్రిమూర్తి, పూర్ణ చందర్ రావు,చింత అశోక్, పింగళి రమేష్,ఆరీఫ్, వెంకటస్వామి గౌడ్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సంపూర్ణ ఆరోగ్యానికి అద్భుతమైన మార్గం యోగా

**– మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశంతో పోలీస్ శాఖ అవగాహన**

**మందమర్రి, జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:**

11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో సామూహిక యోగా సాధన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యమని చాటుతూ, ఇదే వేదికగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "మాదకద్రవ్యాల నిరోధ వారోత్సవాల" అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ యోగా మనస్సుకు ప్రశాంతతను, శరీరానికి దృఢత్వాన్ని ఇస్తుందన్నారు. నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడి తమ విలువైన భవిష్యత్తును, కుటుంబాల ఆనందాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల మహమ్మారిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల అమ్మకం, సరఫరాకు సంబంధించిన అనుమానిత సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించడం ద్వారా ప్రజలు తమవంతు సహాయాన్ని అందించాలని ఆయన కోరారు. "యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ వీక్" లో భాగంగా, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణ లక్ష్యంతో పోలీస్ శాఖ ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిందని సీఐ తెలిపారు. అనంతరం కార్యక్రమ ముఖ్య అతిథి దేవేందర్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యానికి యోగా ఎంత అవసరమో, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ద్వారా సామాజిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. యోగా దినోత్సవం వంటి పవిత్రమైన వేదికపై మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించడం అభినందనీయమని మందమర్రి పోలీసులను కొనియాడారు. అనంతరం యోగా గురువుల పర్యవేక్షణలో యోగా సాధకులు, పోలీస్ సిబ్బంది, సింగరేణి కార్మికులు, ప్రజలు ఉత్సాహంగా సామూహిక యోగా ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో కాసిపేట ఎస్సై, మందమర్రి ఎస్సై రాజశేఖర్, పోలీస్ సిబ్బంది, సింగరేణి అధికారులు, యోగా సాధకులు, మందమర్రి పట్టణ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



వాడేకార్ లక్ష్మణ్‌కు జిల్లా న్యాయమూర్తి

## చేతుల మీదుగా ప్రశంస పత్రం

**భైంసా రూరల్,జూన్ 21,సూర్య మేజర్ న్యూస్:**

ఆత్మీయ సేవే నిజమైన జీవితం అనే నినాదంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఇప్పటివరకు 21 సార్లు రక్తదానం చేసిన ఆనందిత ఫౌండేషన్ ఛైర్మన్ వాడేకార్ లక్ష్మణ్ కు విశిష్ట గౌరవం లభించింది.ఈ సందర్భంగా భైంసా కోర్టులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి శ్రీవాణి వారి సేవలను గుర్తించి "ఉత్తమ ప్రశంసా పతకాన్ని" అందజేశారు.ఈ కార్యక్రమంలో భైంసా న్యాయమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి. శంకర్, డా. కాశినాథ్ (సూపరింటెండెంట్, ఏరియా ఆసుపత్రి భైంసా), డా.దామోదర్ రెడ్డి, ఏఎస్పీ అవినాష్ కుమార్ (ఐపీఎస్, భైంసా), పట్టణ సీఐ గోపినాథ్,ప్రముఖ అడ్వొకేట్లు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.సామాజిక బాధ్యతతో నిండి, ఎన్నో విద్యా, సేవా కార్యక్రమాల ద్వారా యువతకు మార్గనిర్దేశకుడిగా నిలుస్తున్న వాడేకార్ లక్ష్మణ్ సేవలు భవిష్యత్ సేవాకార్యక్రమాలకు మరింత ప్రేరణనిచ్చేలా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీవాణి మాట్లాడుతూ, "సామాజిక సేవలతో పాటు రక్తదానం వంటి మహత్తర కార్యక్రమాల్లో యువత ముందుకు రావాలి వాడేకార్ లక్ష్మణ్ అందుకు ప్రేరణ" అని ఆమె కొనియాడారు.



## మంత్రిని కలిసిన పాత్రికేయులు

**రామకృష్ణాపూర్, జూన్ 21, సూర్య మేజర్ న్యూస్:**

ఇటీవల రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామిని ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి సభ్యులు హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధిగా ఉంటూ ఎన్నో సమస్యలను పరిష్కరించడంలో భాగస్వాములు అవుతున్నామని ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. అలాగే పాత్రికేయుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆరంద స్వామి, ప్రధాన కార్యదర్శి ఈదునూరి సారంగరావు, కోశాధికారి బండ అమర్నాథ్ రెడ్డి, ముఖ్య సలహాదారులు కలువల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు పిలుమాళ్ళ గట్టయ్య, ఉపాధ్యక్షులు కొండ శ్రీనివాస్, నాంపల్లి గట్టయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగారపు గౌతమ్ కుమార్, ప్రచార కార్యదర్శి అరెల్లి గోపికృష్ణ ఉన్నారు.